మిర్చి యార్డు సమాచారం
(గురువారం వరకు)

వచ్చిన బస్తాలు	34,599
అమ్మకాలు	33,354
నిల్వ	9,709

నాన్ ఏసీ కామన్ రకం	క్వింటా (రూ.)
334	13,500 - 18,000
నంబరు-5	13,500 - 17,500
341	14,000 - 17,000

నాన్ ఏసీ ప్రత్యేక రకం	క్వింటా (రూ.)
తేజ	13,500 - 17,500
బాడిగ-355	15,000 - 18,000
దేవనూరు డీలక్స్	14,000 - 18,300
ఆర్మూర్	13,000 - 17,000
తాలు	8,000 - 12,500

ఏసీ కామన్ రకాలు	క్వింటా (రూ.)
334	15,500 - 26,500
నంబరు-5	15,000 - 25,000
341	15,500 - 25,000

ఏసీ ప్రత్యేక రకాలు	క్వింటా (రూ.)
తేజ	15,500 - 21,500
బాడిగ-355	17,000 - 25,500
దేవనూరు డీలక్స్	17,000 - 25,500
తాలు	8,500 - 12,000

-కొరిటిపాడు (గుంటూరు)

పసుపు ధరలు
(గురువారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 819

కొమ్ములు : 579 బస్తాలు

(ధర రూ.లలో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
12,300	13,480	13,000

కాయలు : 233 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,400	13,250	13,025

మొత్తం అమ్మకాలు : 572.06 క్వింటాళ్లు

-దుగ్గిరాల

క్లుప్తంగా

మసాజ్ సెంటర్ ముసుగులో వ్యభిచారం

గుంటూరుమారుతి:మసాజ్ సెంటర్ ముసుగు లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు ముఠాను గుంటూరు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. నల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని లిబెర్టా నగర్ వీఐపీ అపార్టుమెంట్ మూడో ఫ్లోర్‌లో మసాజ్ సెంటర్ పేరుతో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసింది. వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలు, ఒక పిటుకు, రామ్ బాయ్, నాలుగు సెల్ ఫోన్లు, కండోమ్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని సీజ్‌చేశారు. ఆర్గనైజర్ మువ్వా శ్రీకాంత్ తన ఫోన్ వాట్సాప్స్ ద్వారా మహిళల ఫొటోలు పిటులకు పంపిస్తూ వ్యభిచారానికి పాల్పడుతున్నట్టు విచారణలో తేలింది. నిందితులను నల్లపాడు పోలీసులకు అప్పగించారు. సీఐ భాస్కర్ కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుమ్మడి శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

- గుమ్మడితో జ్ఞాపకాలను పంచుకున్న అతిథులు
- నందిలో గుమ్మడి పేరిట ఉత్తమ కాంట్రాక్టర్ నటుడు అవార్డు

సభలో మాట్లాడుతున్న రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు. వేదికపై అప్పాజోస్యుల, ఆలపాటి, మురళిమోహన్, ఆనందబాబు, ప్రభాకర్‌మేష్, జయంతిన తదితరులు

తెనాలి: ప్రముఖ సీనీ నటుడు గుమ్మడి వెంకటేశ్వర రావు శతజయంతి ఉత్సవాల ప్రారంభం సందర్భం స్వస్థలమైన తెనాలిలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో సాయంత్రం కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య ఉత్సవాలు జరిగాయి. తొలుత గుమ్మడి చిత్రపటానికి అతిథులు పుష్పాంజలి ఘటించారు. సభకు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. గుమ్మడి బాల్యం నుంచి అయిదారు దశాబ్దాల ఆయన సినీప్రస్థానం లో మైలురాళ్లను, నటనలో ఆయన పరిపూర్ణతను, క్యారెక్టర్ పాత్రకు వాడ్పులు నిర్దయుంచిన గుమ్మడి ప్రతిభను వక్తలు స్మరించుకున్నారు.

- ముఖ్యఅతిథి శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు తన ప్రసంగంలో తనకిష్టమైన నటుల్లో గుమ్మడి ఒకరని చెప్పారు. ఎన్నో రంగాలవి, గుమ్మడి తమ తమ పాత్రల్లో నటించేప్పుడు ఆ పాత్రలే కనిపిస్తాయని సోదాహరణంగా చెప్పారు.
- ప్రేక్షకుల గుండెను పిండేలా నటించేంత గొప్ప నటుడు గుమ్మడి అన్నారు. ఆయన పేరిట ఉత్తమ నటుడు అవార్డును నంది అవార్డుల్లో ప్రవేశపెట్టేం దుకు తన వంతు కృషిచేస్తానని హామీనిచ్చారు.
- ప్రముఖ సీనీనటుడు మురళీమోహన్ తన ప్రసంగంలో గుమ్మడిని తండ్రిలా భావిస్తానని చెప్పారు. తన తర్వాత క్యారెక్టర్ పాత్రల్లో నువ్వే నటించాలని గుమ్మడి తనతో అన్న మాటలను గుర్తు చేసుకున్నారు.
- మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెనాలిలో జన్మించిన ఎందరో విదిధ రంగాల్లో శిఖరాలను అధిరోహించారని, అందులో గుమ్మడి ఒకరని చెప్పారు.
- ప్రముఖ సీనీనటి ప్రభారమేష్ మాట్లాడుతూ, తన సీనీనట ప్రస్థానంలో గుమ్మడి పాత్రను వివరిం చారు.
- సీనీ పాత్రికేయుడు, పరిశోధకుడు డాక్టర్ రెం టాల జయచేత తన ప్రసంగంలో ఆయన తన దశాబ్దాల్లో 507 సినిమాల్లో నటించిన గుమ్మడి, సాహిత్యం చద వనిరోజు, ఇంగ్లిష్ సినిమా చూడని రోజు లేద న్నారు, అందుకే ఆయన పరిపూర్ణ నటుడు అయ్యారని చెప్పారు. 20 ఏళ్లలో వయసులో 60 ఏళ్ల పాత్రలో నటించి మెప్పించిన ఏకైక నటుడుగానూ చెప్పారు.

పదోన్నతి పొందిన శ్యామ్‌కు ఘనంగా వీడ్కోలు

శ్యామ్‌ను సత్కరిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ రమేష్

గుంటూరు వెస్ట్: గుంటూరు సమాచార పౌర సం బంధాల శాఖలో డిపిఆర్‌ఓ పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై బదిలీపై వెళుతున్న జె శ్యామ్‌కుమార్‌కు స్థానిక బ్రాడీపేటలోని ఐఐఆర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సం దర్భంగా ఉప సంబంధాలు లోచర్ల రమేష్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన శ్యామ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పలు జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్యామ్ ప్రజల మనిషిగా ముద్రవేసుకున్నారన్నారు. శ్యామ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో సహాయ కార్యనిర్వహణాధికారి సమాచార ఇంజినీర్ ఎ.విజాన్, డిపిఆర్‌ఓ లు ఎ.ఎస్ రవింద్రబాబు, సీనియర్ అసిస్టెంట్ డి.సురేష్, టైపిస్టులు శివరామకృష్ణ, బుజ్జి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారులు అరెస్టు

- 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన వెస్ట్ జోన్‌డిప్యూటీ డీఎస్పీ శ్రీనివాసరావు



వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ జోన్‌డిప్యూటీ డీఎస్పీ జి.శ్రీనివాసరావు, పక్కన నగరపాలెం సీఐ

లక్ష్మీపురం: గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద గల 1.5 కిలోల గంజాయిని నగరపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు వెస్ట్ సబ్ డివి జన్ పరిధిలోని నగరపాలెం పోలీస్‌స్టేషన్‌లో గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్ డీఎస్పీ పిల్లలు శ్రీనివాసరావు, నగరపాలెం సీఐ సత్యనారాయణ వివరాలు వెల్లడించారు. పీఎస్ రోడ్డు, కృష్ణప్పాలు కాలనీ ప్రేమల హెల్త్ సెంటర్ నుంచి లాలుపురం వెళ్లే డాంక్ రోడ్డులో గం శ్రీవల్లి దేశీనగ సమీత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం సమీపంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు పవన్ నాగార్ వలి, అలి యాస్ గంధి, బత్తుల దుర్గాలు, బోడా నరేష్‌లు అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వెంబడించి వారిని అదుపులోకి తీసు కున్నారు. మధ్యవర్తుల సమక్షంలో వారిని విచారిం చారు తమ వద్ద గంజాయి ఉన్నట్లు అంగీకరించారు. నిందితుడు పవన్ నాగార్ వలి తన తల్లి నాగార్ బీబీ కలిసి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి గంజాయిని కొను గోలు చేసి చిన్నచిన్న పొట్లాలుగా తయారు చేసి యువకులు, ఇతరులకు అధిక ధరలకు విక్రయిస్తు న్నట్లు అంగీకరించారు. గతంలో అతనిపై నగరం పాలెం పోలీస్‌స్టేషన్‌లో హత్యాయత్నం కేసు ఎన్‌డీపీ ఎస్ చట్టం కింద మరొక కేసు నమోదైనట్లు కూడా విచారణలో వెల్లడైందని తెలిపారు. దీంతో ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో షేక్ నాగూర్ బీ అనే మహిళను అరెస్టు చేయాల్సి ఉం దని తెలిపారు.

ఇన్‌స్టాగామ్‌లో పరిచయం

యువతి తల్లికి యువకుడి బెదిరింపులు

తెనాలిరూరల్: ఇన్‌స్టాగామ్‌లో పరిచయమైన యువతి ఇంటికి వెళ్లి మా తల్లిని బెదిరించిన యువకుడిపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు పెదరావూరు ప్రాంతానికి చెందిన యువతి ఆమెరికాలో ఎంఎస్ పూర్తి చేసి ఈ నెల 2న తెనాలి వచ్చింది. బుధవారం తెల్లవారుజామున తన తండ్రితో హైదరాబాద్ వెళ్లింది. రాత్రి 11.30 గంటల సమయంలో యువతి ఇంటికి ఇద్దరు వ్యక్తులు ఉన్న ఏపీకియువు58330 కారు వచ్చింది. అందులోని ఓ యువకుడు యువతి ఇంట్లోకి వెళ్లి యువతిని బయటకు పంపాలని ఆమె తల్లిని కోరాడు. ఎవరు నువ్వు, మా కూతురుతో నీకేంటి పని అని అడగ్గా, తన పేరు అవినాష్ అని, ఇన్‌స్టా గామ్‌లో పరిచయం అని చెప్పి బయటకు పం పుతావా లేదా అంటూ బెదరిని చంపేస్తానని బెది రించాడు. యువతి తల్లి కేకలు వేయడంతో వెళ్లిపో యాడు. దీనిపై యువతి తల్లి ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు గురువారం నమోదు చేశారు.

రేపు విజయవాడలో రాష్ట్రస్థాయి జాబ్‌మేళా

తెనాలిఅర్బన్: రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరే షన్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో రాష్ట్రస్థాయి జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కార్పొరేషన్ డైరెక్టర్, తెనాలి వాసి షేక్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. సుమారు 65 కంపెనీల ప్రతినిధులు దీనిలో పాల్గొంటారని, మూడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా చదివిన విద్యార్థులందరూ దీనిలో పాల్గొనవ చ్చునన్నారు. ఉదయం 9 గంటలకు విజయవా డలోని ఇన్రెంపేట మసూరీఫోర్ భానా ఫంక్షన్ హాలులో జాబ్‌మేళా ప్రారంభమవుతుందని చెప్పారు. ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌ ద్ధులు, జైనులు, పార్సీలకు చెందిన విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు.

సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు ఎడ్యుకేషన్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటింట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) గురువారం ప్రకటించిన సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. గురువారం కొత్త పేటలోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ తమ విద్యా ర్థులు ఆలిండియా టాప్ మార్కులతో పాటు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. గత 20 ఏళ్లుగా సీఏ, సీఎంఏ కోర్సుల్లో 450కు పైగా ఆలిండియా ర్యాంకులు సాధించామని పేర్కొన్నారు.జి. వంశీ ప్రియ 400 మార్కులకు 348, ఎస్. రేఖల నందిని 334, కె.దివ్య 332, వి. యుక్త యువరాణి 316, ఎంసీ నాగ సింధుజ 314, ప్రజ్ఞల్ పాటిల్ 314, పి. నాగ పూజిత 306, కె.దీప్తి భార్గవి 306 వంటి టాప్ మార్కులు సాధించారని పేర్కొ న్నారు. ఐంటర్మీడియట్‌తో పాటు సీఏ, సీఎంఏ ఫౌండేషన్ డబుల్ బెనిఫిట్ ప్రోగ్రాంలో చేరి అనుభవజ్ఞులైన అధ్యాపకులచే కోచింగ్ అందిం చడం ద్వారా ఏక కాలంలో సీఏ, సీఎంఏ కోర్సుల్లో ఆలిండియా లెవల్‌లో టాప్ మార్కులు సాధిస్తున్నారని తెలిపారు. అధ్యాపక, అధ్యాపకే తర బృంద సహకారం ఎంతగానో ఉందన్నా రు. విద్యార్థులను అన్నా నందకిషోర్, డైరెక్టర్ అన్నా శ్రీలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

అర్బన్ బ్యాంక్ చైర్మన్ నియామకంపై వివాదం

- చైర్మన్ రాజీనామా వెంటనే కుమారుడికి పీఠం.. నిబంధనలపై ప్రశ్నలు
- 80 మంది ఉద్యోగుల నియామకాలపైనా విచారణ కోరుతూ వినతి
- ఆర్‌జీఐకి అర్బన్ బ్యాంక్ జనరల్ బాడీ సభ్యుడి ఫిర్యాదు

కొరిటిపాడు(గుంటూరు): డి గుంటూరు కో-ఆప రేటివ్ అర్బన్ బ్యాంక్‌లో చైర్మన్ నియామకం, ఉద్యో గుల భర్తీ ప్రక్రియపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇం డియా(ఆర్‌బీఐ) సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ఆ బ్యాంక్ జనరల్ బాడీ సభ్యుడు మహ మ్మద్ కలీం ఆర్‌బీఐ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. బ్యాంక్ మాజీ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ రాజీనామా చేసిన వెంటనే ఆదే పాలకవ ర్గంలో కో-ఆప్షన్ సభ్యుడుగా ఉన్న ఆయన తన యుడిని చైర్మన్‌గా నియమించడం నిబంధనలకు అనుగుణమేనా అని ప్రశ్నించారు. బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ రెండు పర్యాయాలు చైర్మన్‌గా పనిచేయడంతో ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం మళ్లీ పోటీ చేసే అర్హత లేక రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఆయన రాజీనామా అనం తరం కుమారుడిని చైర్మన్‌గా నియమించడం చట్టబద్ధ మేనా అనే అంశంపై సందేహాలు వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ నెల 12 తేదీన బ్యాంక్ పాల కవర్గం లోని రెండు డైరెక్టర్ ఖాళీల భర్తీకి నోటిఫికే షన్ విడుదలైంది. ఈ నెల 13వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యం లో, ఎన్నికల షెడ్యూల్ ఆమోదో ఉందగానే పాలకవ ర్గానికి రాజీనామా ఆమోదించి కొత్త చైర్మన్‌ను నియ మించే అధికారం ఉందా? అనే అంశాన్ని ఆర్‌బీఐ పరిశీలించాలని కోరారు. అంతేకాకుండా బ్యాంక్‌లో రిజర్వేషన్ నిబంధనలు, బహిరంగ నోటిఫికేషన్, రాత పరీక్షలు, బ్యాంకింగ్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక విధానాలను పాటించకుండా సుమారు 80 మంది ఉద్యోగులను నియమించారనే ఆరోప ణలను కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. తన నియామకాలకు ఆర్‌బీఐ ఆమోదం ఉందా, లేదా అనే అంశాన్ని కూడా విచారించాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంక్ పాలకవర్గం ఆర్‌బీఐ నిబంధనలకు విరు द्धంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలను తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని మహమ్మద్ కలీం తన ఫిర్యాదులో కోరారు. ఈ ఫిర్యాదు ప్రతు లను రాష్ట్ర సహకార శాఖ కమిషనర్, రిజిస్ట్రార్, గుంటూరు జిల్లా కలెక్టర్‌లకు కూడా పంపినట్లు మహమ్మద్ కలీం గురువారం తెలిపారు.

కాపు హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కరపత్రాన్ని ఆవిష్కరించిన విజయకుమార్, నాయకులు

పామర్రు: 2026-27 విద్యా సంవత్సరానికి సం బంధించి గుంటూరులోని కాపు హాస్టల్‌లో ప్రవేశా నికి దరఖాస్తులు ఆహ్వానించినట్టు హాస్టల్ కార్య దర్శి బాలిశెట్టి విజయ్‌కుమార్ తెలిపారు. గురు వారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలం గాణ రాష్ట్రాల నుంచి వచ్చి ఐంటర్మీడియెట్, డిగ్రీ, బీఫార్క్, బీఫీ, ఎంఫార్మ, ఎంబీఏ, ఎంఎస్, సీఏ, సీఫీఏ తదితర విద్య కోర్సుల్లో చదువుతున్న విద్యార్థులు కాపు హాస్టల్‌లో దరఖా స్తుకు అర్హులని అన్నారు. యూపీఎస్సీ సివిల్ సర్వీ సెస్, ఏపీపీఎస్సీ, టీఎస్‌పీఎస్సీ గ్రూప్స్, ఎస్ఎస్సీ, బ్యాంకింగ్, ఆర్‌ఆర్‌బీ తదితర పోటీ, ప్రవేశ పరీక్ష లకు సిద్ధమవుతున్న అభ్యర్థులు కూడా హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాపు, తెలగ, బలిజ, తూర్పు కాపు, ముసునూరు కాపు సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. హాస్టల్‌లో భోజన సౌక ర్యం, 24 గంటల గ్రంథాలయ సౌకర్యం, స్టడీ అవర్స్, జిమ్ వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలి పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 86865 55999 నెంబరుకు సంప్రదించాలని చెప్పారు. ఈ సందర్భంగా ప్రవేశాలకు సంబంధించిన కరప త్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో ఆకుల రామ్మోహన్‌రావు, దేగల వెంకటేశ్వరరావు, అమిరిసేన సాంబశివరావు పాల్గొన్నారు.

తెలుగు పాఠ్యపుస్తకంలో హకీంజాని రచన

తెనాలి: మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు పిల్లల కోసం రూపొందించే 6వ తరగతి పాఠ్యపుస్త కంలో తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ బాలసా హితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజాని రచనను పొందు పరచింది. పూణేలోని మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మిత, పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రూపొందింది, ఈ విద్యాసంవత్సరం నుంచి అమ లోకి రానున్న పాఠ్యపుస్తకం 'బాలభారతి'లో అంత ర్జాతీయ ఖ్యాతిగాంచిన అర్బర్ శీతలేదేవిపై హకీం జాని రచించిన కథనాన్ని ముద్రించారు. జమ్ముకశ్మీ రకు చెందిన శీతలేదేవి, చుట్టుకతోనే రెండు చేతులూ లేని దివ్యాంగురాలు. కాళ్లతో విలువిద్యను సాధన చేసి, 18 ఏళ్ల వయసులో అం తర్జాతీయ పతకాలను సాధిం చిన క్రీడాకారిణిపై రాసిన కథ నమది. 2019లో 11వ తరగ తి, 2020లో 12వ తరగతి పాఠ్యపుస్తకాల్లోనూ హకీం జాని రచనలను పాఠ్యాంశాలుగా పొందుపరిచారు. తన కథను పాఠ్యాంశంగా ఎంపికచేసిన పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, తెలుగు కమిటీ అధ్యక్షురాలు భువిదేవితో శాంత, కమిటీ సభ్యులు, ఆ సంస్థ విశే షాధికారిణి తుంసీ భారతి భాషుష్‌కు హకీంజాని ధన్యవాదాలు తెలియజేశారు.

12న టెట్ ఆంగ్లంపై అవగాహన తరగతులు

పోస్టర్లు విడుదల చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: సాంబశివపేటలోని ఏసీ కళాశాలలో ఈనెల 12న ఉదయం 9 గంటలకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) 1పి, 2పిలోని ఆంగ్ల భాషా సన్నద్ధతపై అవగాహన తరగతులను నిర్వహిస్తు న్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ తెలి పారు. బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యా యంలో గురువారం అవగాహన తరగతుల పోస్టర్లు విడుదల చేశారు. రాష్ట్రంలో ఆంగ్ల భాషా సన్నద్ధత బోధనలో పేరుగాంచిన ఒంగోలులో వెం దిన అధ్యాపకుడు బి.ప్రసాద్ బోధిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హా నుమంతరావు మాట్లాడుతూ 1పి, 2పి పరీక్ష రాయ నున్న ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఎండీ షకీలా బేగం, జిల్లా కార్యదర్శులు సీహెచ్ ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోపాల్, బి.ప్రసాద్, ఎం .కోటిరెడ్డి, వి.వినోద్, ఎన్.ధనంజయ్య పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

నిబే నెం.26/జి.జి.ఓ/2026-27 తే.09-07-2026

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ-సాధారణ నిధుల క్రింద ఈ కిందిన పేర్కొనబడిన పనులకు గాను ఇ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలవబడుతోంది.

మొత్తము పనులు : 01	అంచనా వ్యయము : రూ.34.50 లక్షలు
1. చెంచరపు పెమ్మాల్ వాకింగ్ కొరకు నిర్వహణకు ప్రారంభ తేది	తే.10.07.2026 ఉదయము గం.11.00లకు ల నుండి
2. చెంచరపు పెమ్మాల్ వాకింగ్ కొరకు నిర్వహణకు చివర తేది	తే.17.07.2026 ఉదయము గం.11.00లకు ల వరకు
3. ఫైనే బిడ్ కెరుకు తేది	తే.17.07.2026 మధ్యాహ్నము గం.02.00కు లకు

మరిన్ని వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.approcurement.gov.in చూడగలరు.

కమీషనర్, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను అభివృద్ధి పర్చాలి

ఆర్జేడీ లింగేశ్వర్‌రెడ్డి

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఆర్జేడీ

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థుల్లో అభ్య సన సామర్థ్యాలను అభివృద్ధి పర్చాలని పాఠశాల విద్య ఆర్జేడీ బి.లింగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏటీ ఆగ్రహారం లోని ఎస్కేబీఎం నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఆర్జేడీ లింగేశ్వర్‌రెడ్డి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, పలు ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపే ఎంతో నమ్మకం తో తమ పిల్లలను పంపిస్తున్న దృష్ట్యా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠాలు బోధించేందుకు అమలుపరిచే ప్రణాళిక తీరును పరిశీలిం చారు. పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పిల్లలు తినేం దుకు సౌకర్యవంతంగా ఒక డైనింగ్ హాలు ఐటీఏ సహకారంతో ఏర్పాటు చేసుకో వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యా యుడు షేక్ జాఫాలిల, ఉపాధ్యాయు లను అభినందించారు. పాఠశాలలు ప్రాంగ ణంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈనెల 17న జరగనున్న మెగా పేటీఎం విజయవంతమయ్యే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, తల్లికి వందనం అర్హుల జాబితాను సిద్ధం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
బ్యాంక్ ఆఫ్ బరోడా. లక్ష్మీపురం బ్రాంచి
ప్లాట్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2272003, Email: LAKSHMI@bankofbaroda.bank.in

స్థిరాస్తుల బహిరంగ వేలం అమ్మకం నోటీసు అనుబంధం-IV-ఎ (రూల్ 8(6) & 9(1) చూడవలెను)

సెక్యూర్డ్‌లోన్స్ అండ్ రిహేబిలిటేషన్ అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమములోని నిబంధనలు మరియు సెక్యూర్డ్ అప్పుల్లో (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 రూల్ నంబర్ 8(6) & 9(1) నిబంధనలతో చదవబడిన స్థిరాస్తి అమ్మడం కొరకు ఈ-వేలం విక్రయము ప్రకటన.

ఇందుమూలమున సాధారణ ప్రజలకు మరియు సంబంధిత వ్యక్తులకు ముఖ్యంగా(రు), కుటుంబానికి(రు) మరియు సహచరులకు(రు) కు తెలియచేయునది మరియు ఈ దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్ గారి వద్ద బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటర్) వారి వద్దనుండి తనఖాలో ఈ దిగువ పేర్కొనబడిన భారాలు(రు) యొక్క ముఖ్యమైన తేదీల నాటికి వేలం వేయబడినవి మరియు వేలం వేయబడినవి. సెక్యూర్డ్ అప్పు చెల్లించడానికి సెక్యూర్డ్ క్రెడిటర్ కు అప్పుల మీద ఇవ్వవలసి ఉన్నదానికి అదే ఆస్తుల మీద మరియు "షరతులు లేని అమ్మకం" మరియు "ఉన్నదున్నట్టుగా, ఉన్నచోట" ప్రాతిపదికన కనుక్కుని అందుబాటులో ఉన్న(రు)(వారు) తమ(రు)(వారు) సెక్యూర్డ్ రుణదాత(రు) / రికవరీ ఏజెంట్(రు) / బ్యాంక్ యొక్క అధీకృత అధికారి(రు) వద్ద ఈ క్రింద పేర్కొనబడిన తేదీలలో మరియు సమయములలో ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తుల వివరములు మరియు వేలం తేదీలు మరియు సమయం, బయానా మొత్తం మరియు బిడ్ మొత్తం కలిగిన ఈ దిగువ పేర్కొనబడిన.

యూనిట్(లు)/ బ్రాంచి(లు)/ శాఖా(లు) పేరు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (స్థిరాస్తి/ తనఖా ఆస్తుల తగ్గింపు)	బకాయి మొత్తము
1. M/s.ఆదూరపల్లి ఐరన్& కమర్షియల్ ప్రొపైటర్స్ ప్రొపైటర్: శ్రీ పాలబుగారి సత్యనారాయణ, R/o.సెనమేలపాడు, గుంటూరు జిల్లా, పిన్ కోడ్:522003.	గుంటూరు పట్టణ పరిధిలో, సర్వే నెం.148/సి, ఎదురుగా గ్రామంలో సర్వే నెం.148/సి, ఇంటి నెం.7-3-10 మరియు 148/సి-3 మరియు 148/సి-2 పక్